


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 27 జూన్ 2025

పేజీలు - 10


## డ్రగ్స్‌తో జీవితం అంధకారం

**డీఎస్పీ పూతి భావన**



4లో

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



5లో



## బృహత్తర నీటి పథకంపై

# నో..క్లారిటీ!

- జల్‌జీవన్ పథకం కింద 8 తాగునీటి పథకాలు
- జిల్లా సాగునీటి ప్రాజెక్టుల నుంచి 158 టీఎంసీల నీటి వినియోగం
- రూ.1500 కోట్లతో ప్రభుత్వానికి ప్రాథమిక ప్రతిపాదనలు
- 1,378 గ్రామాలకు తాగునీటి అవకాశం
- పూర్తిస్థాయి డీపీఆర్ తరువాత నోరుమెదపని రాష్ట్ర ప్రభుత్వం
- ప్రభుత్వ తీరుపై జిల్లా అధికారుల్లో గందరగోళం..
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలపైనే భారం

కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లాలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఉన్న వనరులను వినియోగించుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులేస్తోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను వినియోగించుకొని తాగునీటి సమస్యకు చెక్ పెట్టాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. జల్‌జీవన్ పథకం కింద కొత్తగా 8 బృహత్తర తాగునీటి పథకాలకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 1,378 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.1500 కోట్ల అవసరమవుతాయని మొదట ప్రాథమిక ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారు. పూర్తిస్థాయి డీపీఆర్ కోరిన ప్రభుత్వం ఆ తరువాత దాని ఊసెత్తడం లేదు. అసలు ఈ బృహత్తర తాగునీటి పథకాన్ని ప్రభుత్వం చేపడుతుందా? లేదా అనేది క్లారిటీ లేదు. దీంతో జిల్లా అధికారుల్లో గందరగోళం నెలకొంది. మిగతా 2పేజీలో

## డ్రగ్ రహిత జిల్లాగా

# తీర్చిదిద్దుతాం



- కడపలో మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ వాకథాన్ ర్యాలీ
- పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్, ఎమ్మెల్యే మాధవీ రెడ్డి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డి
- మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : కడప జిల్లాను డ్రగ్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుదామని, అందుకోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పిలుపునిచ్చారు. గురువారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాయంత్రాంగం,ఈగల్ (ఎలైట్



2లో

### కలసపాడులోపార్టీ పరిశీలకుడి సాక్షిగా తెలుగుతమ్ముళ్లు

# బాహా బాహి..!

- రెండు వర్గాలుగా చీలిన తెలుగు తమ్ముళ్లు
- విస్తుపోయిన పార్టీ పరిశీలకుడు ఖాదర్ భాష
- పోలీసులు రంగ ప్రవేశం చేసి తెలుగు తమ్ముళ్లను చెదరగొట్టిన వైనం..



కలసపాడు,మేజర్‌న్యూస్: కలసపాడుమండల పరిధిలోని స్థానిక సంస్థాగత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఐక్యతగా ముందుకు సాయి మండల పరిధిలోని అన్నిస్థానాలు కైవసం చేసుకునే దిశగా మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని గురువారం తెదేపా ..మిగతా 4పేజీలో

## ప్రజలలో నిలిచిపోయేలా సేవలందించాలి

శ్రీనివాసులు రెడ్డి సన్మాన సభలో - ఎస్ఐ పెద్ద ఓబన్న






**వల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు అవసరమయ్యే సేవలు అందించినప్పుడు వాటి గుర్తింపు లభిస్తుందని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న అన్నారు, గడచిన ఐదేళ్లుగా ఈ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న చిన్నరెడ్డి శ్రీనివాసుల రెడ్డి వీడ్కోలు కార్య క్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాం లో ముఖ్య అతిథిగా ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీలు సాధారణమైన ప్పటికీ గడచిన కాలంలో ప్రజలకు ఎలాంటి సేవలు అందించాము అన్న విషయంపై కానిస్టేబుల్ శ్రీనివాసులరెడ్డి సేవలు బాగున్నాయని ప్రశంసిం చారు అదే కోవలో ఇతర పోలీస్ సిబ్బంది పనిచేయాలని సూచించారు, బదిలీపై ఖాజీపేట పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న కాలంలో మాపై పోలీసు అధికారి పెద్ద ఓబన్న పోలీస్ సిబ్బంది సహకారం మరువలేనిది అన్నారు, అనంతరం శ్రీనివాసుల రెడ్డికి ఎస్ఐ చేతుల మీదుగా సన్మానం బహుమతిని అందజేశారు..

# బృహత్తర పథకంపై నోక్లారిటీ!

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లాలో ప్రతి ఏటా వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంటోంది. అనేక గ్రామాల్లో నీటి కష్టాలు తప్పడంలేదు. ట్యాంకర్ల ద్వారా, వ్యవసాయ బోర్ల నుంచినీటి సరఫరా చేయడంతోనే అధికారులు సమస్య నుంచి గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నారు. తాత్కాలిక ఉపశమనం తప్ప సమస్యపై పాలకులు పెద్దగా దృష్టి సారించిన సందర్భాలు లేవు. దీంతో సమస్య జట్టిలమవుతోందేతప్ప పరిష్కారం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నీటి వనరుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించి బృహత్తర తాగునీటి పథకాలకు రూపకల్పన చేస్తోంది. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా జల్‌జీవన్ పథకం కింద కడప జిల్లాలోని గండికోట, బ్రహ్మసాగర్, మైలవరం, పెన్నా నీటిని వినియోగించుకొని జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసి 8 బృహత్తర తాగునీటి పథకాలకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రూ.1500 కోట్ల నిధులు కోరుతూ ప్రభుత్వానికి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ప్రాథమిక నివేదిక పంపారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,378 గ్రామాలకు తాగునీటిని అందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. దీనికోసం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, నదుల నుంచి 158 టీఎంసీల నీటిని తీసుకోవాలని నిర్ణయించారు. ఈపథకాలకు సంబంధించి మోటార్లు, పంపులు, పైపులైను పనులకు రూ.1,500 కోట్లు అవసరమని జిల్లా అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అధికారుల నివేదికను పరిశీలిస్తే.. జిల్లాలో కీలకమైన గండికోట రిజర్వాయర్ కీలకం కానుంది. ఈ రిజర్వాయర్ నుంచి కడప, అన్నమయ్య జిల్లాల్లోని గ్రామాలకు తాగునీటిని అందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కడప జిల్లాలో గండికోట ద్వారా కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో 88 నివాస ప్రాంతాలకు తాగునీరందించేందుకు అవకాశం ఉందని, రూ.130 కోట్లు అవసరమవుతాయని అధికారులు నివేదించారు. మైలవరం రిజర్వాయర్ నుంచి పెద్దముడియం, జమ్మలమడుగు, మైలవరం, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల్లో తాగునీటి సరఫరా చేసేందుకు రూ.380 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీటిని కమలాపురం నియోజక వర్గంలోని వీరపునాయునిపల్లె, కమలాపురం, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె మండలాల్లోని 326 నివాస ప్రాంతాలకు తాగునీటిని అందించేందుకు రూ.250 కోట్లు అవసరమవుతాయని అధికారులు నివేదించారు. తెలుగుగంగ అంతర్భాగమైన బ్రహ్మంసాగర్ నుంచి బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో ఎనిమిది మండలాలకు తాగునీటిన అందించవచ్చని నివేదికలో పొందుపరిచారు. తెలుగుగంగ ఎస్‌ఆర్-1 నుంచి దువ్వూరు, చాపాడు మండలాల్లో 104 నివాస ప్రాంతాలకు నీరందించేందుకు రూ.145 కోట్లు కోరారు. అదేవిధంగా ఎస్‌ఆర్- 2 నుంచి నీటిని మైదుకూరు, ఖాజీ పేట మండలాల్లోని 137 నివాస ప్రాంతాలకు తాగునీరు అందించవచ్చని, దీనికోసం రూ.85 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. ఇక బద్వేలు నియోజకవర్గంలోని ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు కూడా పెద్ద ఎత్తున నిధులు అవసరం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. అదేవిధంగా పెన్నా నది నీటిని వినియోగించుకొని ఒంటిమిట్ట మండలంలో 50 గ్రామాలకు తాగు నీరివ్వడానికి రూ.35 కోట్లు, సిద్దవటం మండలంలోని 83 నివాస ప్రాంతాలకు రక్షిత నీటిని సరఫరా చేసేందుకు రూ.45 కోట్లు అవసరమని అధికారులు నివేదికలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. వీటన్నింటికి కలిపి రూ.1500 కోట్ల ప్రాథమిక అంచనాతో ప్రతిపాదన సిద్ధం చేశారు.

**స్పష్టత నివ్వని ప్రభుత్వం..**

అయితే ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా తాత్కాలిక ఉపశమనం తప్ప తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మొదట జిల్లా అధికారులు పంపిన ప్రాథమిక నివేదికను పరిశీలించిన ప్రభుత్వం పూర్తి స్థాయి డీపీఆర్‌ను కోరింది. ఈ బృహత్తర నీటి పథకానికి సుమారు రూ.4,500 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. డీపీఆర్‌ను ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించలేదని తెలుస్తోంది. సూచాయిగా ఆమోదించినా అన్ని ప్రాజెక్టుల నుంచి ఒకేసారి తాగునీటి పథకాల పనులు చేపట్టాలా? లేక ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలా? అనే దానిపై కూడా ప్రభుత్వంలో కొంత గందరగోళం కనిపిస్తోంది. త్వరలో దీనిపై స్పష్టతనిచ్చి పనులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జిల్లా అధికారులు ఆశాభావంతో ఉన్నారు.

# డ్రగ్ రహిత జిల్లాగా.. తీర్చిదిద్దుతాం!




(మొదటి పేజీ తరువాయి)

యాంటి- నార్కోటిక్స్ (గ్రూప్ ఫర్‌లా ఎన్ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వాకథాన్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, ప్రభుత్వ విప్ మరియు వైయస్సార్ కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్య దుర్విని యోగం ప్రాధాన్యతపై , సేనోటు డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం విలువైన ప్రాణాలు కాపాడుకుందాం,వద్దు గంజాయి,వద్దు వ్యసనం ఈ క్షణం నుండే మార్పు వంటి స్లొగన్స్,ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జా యింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టడం కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు. విద్యా ర్థుల వసతి గృహాలు, కాలేజీలు, పాఠశాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణా మాలపై అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గుంటూరులో నషా ముక్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. దేశానికి రాష్ట్రానికి మాదక ద్రవ్యాల సమస్య పట్టిపీడిస్తోందని వాటిని సమాజం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంటర్నేషనల్ డ్రగ్ యాంటీ డ్రగ్ డే సంద ర్భంగా ప్రివెన్షన్ ట్రీట్మెంట్ రికవరీ అనే థీమ్‌తో వాక్ థాన్ ర్యాలీ నిర్వహిం చడం జరిగిందన్నారు. ప్రివెన్షన్‌లో భాగంగా డ్రగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువతకు ట్రీట్మెంట్ రికవరీ, కౌన్సి లింగ్ చేపట్టే డి అడిక్షన్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని వాటిని విని యోగించుకోవాలని తెలిపారు. ప్రతినిత్యం తల్లిదండ్రులు తమ పిల్లల చెడు వ్యసనాలపై అప్రమత్తంగా వ్యవహరించి వారిలో మంచి అలవాట్లపై అవగాహన పెంచాలన్నారు.డ్రగ్స్ భారీనా పడకుండా తల్లిదండ్రులు టీచర్లు మేధావులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశంలో యువత సామర్థ్యం ఎక్కువగా ఉందని డ్రగ్స్ బారిన పడితే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని వారిలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే డ్రగ్స్ లభ్యమయ్యే ప్రాంతాలపై పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వాటిని నిర్మూలించాలని కోరారు.అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వాకథాన్ ర్యాలీ పాల్గొన్న యువత విద్యార్థులు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత ఎస్పీ**

జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి వెన్నుముక లాంటి యువత డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి నషాముక్త్ భారత్ అభియాన్ వంటి గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉందన్నారు. భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మాదకదవ్యాల మహమ్మారినీ ప్రారద్రోలాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్ రహిత సమాజంగా మార్చడానికి ప్రతి ఒక్కరూసహకరించాలన్నారు. ఇటీవల 95 %ఎన్డ్ర% డ్రగ్స్ ను సీజ్ చేయడం జరిగింది అన్నారు. గంజాయి అమ్మకాలు,వినియోగాన్ని నిరోధించడానికి 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేస్తే చట్టపరమైన కఠినమైన చర్యలు చేపడతామన్నారు.జిల్లాలో డ్రగ్స్ బారిన పడిన యువత పిల్లల కోసం డ్రగ్ డిటెక్షన్ సెంటర్లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు.



**డ్రగ్ రహిత సమాజం నిర్మించేందుకు కృషి...**

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ...డ్రగ్ రహిత సమాజాన్ని ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా గుంటూరులో నషా ముక్త్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు మన కడపలో ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను తెలియచెప్పే విధంగా అవగాహన వాకథాన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు కడప జిల్లాను డ్రగ్ రహిత సమాజంగా మార్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపి మాదకద్రవ్యాలను నిర్మూలించాలన్నారు. పేద ధనిక వర్గాల తేడా లేకుండా డ్రగ్స్ మహమ్మారి సమాజాన్ని పట్టిపీడిస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మన కడప స్వచ్ఛ కడపలో భాగంగా డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. డ్రగ్స్ కేసులపై పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 లో భాగంగా అందరి సహకారంతో కడప నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తమ సహకారాన్ని అందించడం అభినందనీయం అన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై ముద్రించిన కరపత్రాలను కడప నగరంలోని ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. స్కూల్లు కాలేజీలలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా యువత పిల్లలు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.





నేను నా స్నేహితుడు, నా కుటుంబం మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంటామని సంకల్పిస్తున్నాను. ఎందుకంటే ప్రతి మార్పు నా నుంచి మొదలవ్వాలి అందుకే నా జిల్లా కడప జిల్లాని మత్తుపదార్థాల రహితంగా తీర్చిదిద్దాలని మనసారా నిర్ణయించుకుంటున్నాను. కావున నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను కృషి చేస్తానని డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర,జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి కృష్ణ కిషోర్,కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు,మెప్మా పి.డి కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస రావు,'ఈగల్' సిబ్బంది,సచివాలయ సిబ్బంది, పలువురు జిల్లా అధికారులు, విద్యార్థులు, ఎన్జీఓ లు,మహిళలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా గురుకులంలో జూలై 2 నుండి తరగతులు ప్రారంభం

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థులకు అధునాతన వసతులు, నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో బి.మఠంలో నిర్మించిన డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులంలో జూలై 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కాలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో తరగతుల ప్రారంభానికి సంసిద్ధత, ఏర్పాట్లు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం వచ్చే నెల 2వ తేదీ నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. 960 మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 800 మంది విద్యార్థులతో అడ్మిషన్లను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే సగిలేరు, బి.మఠం గురుకుల పాఠశాలల పాత భవనాల్లోని 660 మంది విద్యార్థులను కూడా మహా గురుకులంలోకి షిఫ్ట్ చేయడం జరుగుతోందన్నారు. కొత్త అడ్మిషన్లకు సంబంధించి.కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతొందన్నారు. తరగతుల ప్రారంభం అయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూడాలన్నారు. ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, డైనింగ్ రూమ్, డార్మెటరీ రూమ్స్ లతోపాటు రోడ్లు, విద్యుత్, వాటర్, గ్రీనరీ, ఉద్యాన మొక్కల ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను ఎలాంటి కొరత లేకుండా సమకూర్చాలన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇంకనూ ఏవైనా సదుపాయాల పెండింగ్ ఉంటే జూలై 2వ తేదీ లోపు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కో. ఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఏపిసి ఎ. నిత్యానందరాజులు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, కాంట్రాక్టు ఏజెన్సీ, పీఆర్, ఏపీఎస్పీడిసిఎల్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు అర్జున్ హాస్పిటల్‌కు చెన్నై అపోలో డాక్టర్ రాక

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కో ఆపరేటివ్ కాలనీలో ఉన్న అర్జున్ హాస్పిటల్ కు ఈనెల 27వ తేదీ శుక్రవారం చెన్నై అపోలో హాస్పిటల్ లివర్ వైద్య నిపుణులు డాక్టర్.యు.వి.యు.వంశీధర్ రెడ్డి వసాౖరని అర్జున్ హాస్పిటల్ ఛైర్మన్ డా. అవ్వారు అర్జున్ కుమార్ తెలిపారు. ప్రతి నెలా నాలుగవ శుక్రవారం అర్జున్ హాస్పిటల్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ శిబిరం ఉంటుందన్నారు.సీనియర్ లివర్ ట్రాన్స్ ప్లాంట్, హెపటోబిలియరీ ఫిజిషియన్ డా.వంశీధర్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్న 50 మందికి ఉచితంగా ఫైబ్రో స్కాన్ పరీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ఈ శిబిరంలో ఆల్కహాలిక్ లివర్ సమస్యలు, కామెర్లు, లివర్ సిరోసెస్,ప్యాటీ లివర్, హెపటైటిస్ బి,సి, లివర్ క్యాన్సర్ తదితరాలకు తగు వైద్య సలహాలు సూచనలు అందిస్తారని తెలిపారు. ఆటో ఇమ్యూన్ సమస్యలు,ప్యాంక్రిసిస్ సమస్యలు, గాల్ బ్లాడర్ లో రాళ్లు, ప్రెగ్నెన్సీ యందు లివర్ సమస్యలు, అన్ని రకాల ఉదర సమస్యలతో బాధపడేవారు లివర్ స్పెషలిస్ట్ ను సంప్రదించాలని సూచించారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఫైబ్రో స్కాన్ చేయబడుతుందన్నారు. అపాయింట్మెంట్ కొరకు అర్జున్ హాస్పిటల్ సెల్ 6305800108 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

# మాదకద్రవ్యాల నష్టాన్ని ప్రజలకు వివరించాలి

### వైవియు విద్యార్థులతో డిప్యూటీ కమిషనర్ ఎం జయరాజ్..




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** డ్రగ్స్ మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాన్ని తెలుసుకొని దూరంగా ఉంటూ తమ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యం చేయాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం జయరాజ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైవియు ఎన్.ఎస్.ఎస్, ఓ.బిసి, యాంటీ డ్రగ్ సెల్ ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం, ర్యాలీ ని గురువారం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం జయరాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని కుటుంబాలు , సమాజము, దేశము సమస్యల్లో కూరుకుపోతుందన్నారు. డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలు జోలికి యువత వెళ్లవద్దని సూచించారు. మత్తు పదార్థాలు వినియోగించిన, సరఫరా చేసిన, సహకరించిన వారిపై కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ మాట్లాడుతూ,, డ్రగ్స్ వినియోగించడం ద్వారా ' తక్కువ ఆనందం శాశ్వత దుఃఖం' మిగులుతుందన్నారు. ఒకసారి అలవాటయితే జీవితం ముగిసినట్లేనని పలు ఉదాహరణలతో వివరించారు. సమాజాన్ని యువత చైతన్యం చేయాలని కోరారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం డ్రగ్స్ బారినపడి ప్రతి గంటకు ఒకరు మృతి చెందుతున్నారని తెలిపారు. అనధికారికంగా ఈ సంఖ్య పది నుంచి 20 వరకు ఉండవచ్చన్నారు. ప్రమాద తీవ్రతను గుర్తు చేశారు. ఇన్స్పెక్టర్ బి. కృష్ణ కుమార్ మాట్లాడుతూ యువత ప్రయోజకులైతే దేశం అగ్రగామిగా నిలుస్తుందని గుర్తు చేస్తూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వైవియు ఎన్ఎస్ఎస్‌సెల్ సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఓబీసీ సెల్ డైరెక్టర్ ఆచార్య కె ఎస్ వి కృష్ణారావు సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. వైవియు యాంటీ డ్రగ్ సెల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ గౌడ్, ఆచార్య జి పార్వతి మాట్లాడుతూ యువత చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా "యాంటి డ్రగ్ అండ్ డ్రగ్ అబ్యూస్" అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. సందర్భంగా మత్తు పదార్థాల అవగాహన పై ఓబీసీ సెల్ రూపొందించిన పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు అంతరం ప్లకార్డులతో విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహించి డ్రగ్ రహిత రాష్ట్రాన్ని దేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఇన్స్పెక్టర్ కే.నరసింహులు వైవియు ఎన్ఎస్ఎస్పిఓలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగిరి గుట్టకు చెందిన అంకాల్‌కు వైకాపా నాయకులు ఆర్థికసాయం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** నగిరిగుట్ట 25వ వార్డులో నివాసముంటున్న అంకాల్ అనే నిరుపేదకు మాజీ ఛైర్మన్ రసూల్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఇరికిరెడ్డి వీరారెడ్డి, చేనేత సంఘ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, మాజీ కౌన్సిలర్ నూరుల్లా, లు 20వేల రూపాయలు ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అంకాల్ కు ఇద్దరు కుమార్తెలు, ప్రియా, అనూష లు ఉన్నారు. పెద్ద కుమార్తె ప్రియా పెట్రోల్ బంకులో పనిచేస్తూ ఇటీవల కాలంలో మృతి చెందింది. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, బాల అశ్వర్థ రెడ్డి , మాజీ వైస్ ఛైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చలపతి, రాజేష్, మాజీ కౌన్సిలర్ వెంకటపతి, చలపతి లు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు వారి నివాసానికి వెళ్లి ఆమె ను పరామర్శించి 20000 రూపాయలు ఆర్థిక సాయంని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమాస్య, తదితరులు పాల్గొన్నారు

# నలుగురు కానిస్టేబుళ్లు బదిలీ




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న నలుగురు కానిస్టేబుళ్లు బదిలీ అయ్యారు. వీరికి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఎస్ఐ కొండారెడ్డి లు పూలమాల, శాలువాలతో సత్కరించడం జరిగింది. పి ఓబులయ్య బద్వేల్ అర్బన్, ఎం వెంకటసుబ్బయ్య బద్వేల్ అర్బన్, ఎం బాల నరసింహులు ఖాజీపేట, వై రాజశేఖర్ బి కోడూరు పోలీస్ స్టేషన్ లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ఐ లు మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణం అన్నారు. మీరు ప్రజలతో కలిసిమెలిసి ఫ్రెండ్లీ పోలీస్‌గా మీ ఉద్యోగ ధర్మాన్ని చక్కగా చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన వైసీపీ నాయకుడు ఇంటిని తొలగించేందుకు వచ్చిన రెవెన్యూ ఇరిగేషన్, అధికారులు..!

### చెరువు పోరంబోకు స్థలంలో నిర్మాణం చేపట్టారని ఇరిగేషన్ అధికారులు..


### అక్రమంగా నిర్మించిన ఇంటిని తొలగిస్తామంటూ అధికారులు..



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం బయనపల్లె గ్రామానికి చెందినవైసీపీ వైసిపి కి చెందినశ్రీకాంత్ రెడ్డి చెరువు పోరంబోకు స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టడానీ గురువారం వైసీపీ నాయకుని ఇంటిని నిర్మాణాన్ని తొలగించేందుకు ఇరిగేషన్ రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వైసిపి నాయకుని ఇంటి నిర్మాణాన్ని ఉద్దేశపూరితంగా అన్యాయంగా దౌర్జన్యంగా నిర్మాణాలను తొలగించినవచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు. ఇంటినిర్మాణము ప్రభుత్వానికి చెందిన చెరువు పోరంబోకు స్థలమునందు నందు వైసీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటినిర్మాణం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు గ్రామస్తులకు తెలిపినప్పటికీ వారి నిర్మాణం తొలగించేందుకు గ్రామస్తులు ఆందోళనకు దిగిఅడ్డుకోవడంతో ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా ఉపేజించేది లేదని ఆ నిర్మాణాలు తొలగించి తీరుతామని అధికారులు అడ్డుకున్న గ్రామస్తులకు తెలిపారు. అధికారులు గ్రామస్తులకు ఎంత నచ్చ చెప్పినప్పటికీ అడ్డుకోవడంతో అధికారులు తలలు పట్టుకున్నారు, ఎప్పుడో నిర్మించిన నిర్మాణాలు ఇప్పుడు తొలగిస్తామంటే ఒప్పుకునేది లేదంటూ వైసీపీ నాయకుడు మద్దతుగా గ్రామస్తులు అధికారులతో వాదోపవాదాలకు దిగారు నిర్మాణాలు తొలగించాలంటే ముందస్తుగా అధికారులునోటీసులు ఇచ్చి కూల్చండి అంటూ గ్రామస్తుల అధికారులకు తెలిపారు. అధికారులు మొత్తం. చెరువు ను సర్వే చేసి అనంతరం నిర్మాణాలను తొలగించాలంటూ అంటూ బయనపల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామంలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీసులు చేరుకున్నారు.

# కలసపాడులోపార్టీ పరిశీల కుడి సాక్షిగాతెలుగుతమ్ముళ్లు బాహి బాహి..!

(మొదటి పేజీ తరువాయి)





పార్టీ కార్యాలయంలో కలసపాడు మండల పరిశీలకులుగా కడప పార్లమెంటు మైనారిటీ సెల్ అధ్యక్షుడు కలసపాడు మండల పరిశీలకుడైన ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిస్థితికి మండల పరిధిలో టిడిపి నాయకులు రెండు వర్గాలుగా చీలిన విషయాన్ని గమనించి ఇరువర్గాల నాయకులను కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల జరిగినప్పటి నుంచి కలసపాడు మండలంలో తెలుగుదేశంలో రెండు వర్గాలు ఒక వర్గానికి చెందినవారు మరొక వర్గానికి చెందిన వారికి వర్గాలకు పచ్చ గడ్డి వేస్తే బగ్గుమనే విధంగా తెలుగు తమ్ముళ్లు ఒకరికి ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకోవడం తెలిసిన విషయమే . రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఇరువురి నాయకులను సమావేశపరిచి కలసపాడు మండల పరిధిలో రానున్న స్థానిక సంస్థాగత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు రూపకల్పన దిశగా సమావేశపరిచారు. ఈ సమావేశంలో కలసపాడుమండల పరిశీలకుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ కలసపాడు మండల పరిధిలో ని నాయకులు,కార్యకర్తలుఅందరి అభిప్రాయంలో కాగితం రూపంలో తెలియజేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఆ సమావేశంలో కలసపాడు మండలంలో ఉన్న రెండు వర్గాలను పిలిపించి ఆయన వ్యక్తిగతంగా అభిప్రాయాలను సేకరించారు కార్యాలయంలో నాయకులతో మాట్లాడుతుండగానే ఇరు వర్గాలకు చెందిన వారు ఒకరు నొకరు గొడవలకు దిగారు రెండు వర్గాలు ఏర్పడి పరిశీలకుడి ముందేవాదోపవాదాలు చేసుకున్నారు అనంతరం ఒకరిపై ఒకరు దూసుకొచ్చి దాడులు చేసుకున్నారు ఇదే సమయంలో రోడ్డుపైకి వచ్చి బాహిబాహి గ ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం పట్ల ప్రజలు తెలుగు తమ్ముళ్ల ఐక్యత పెట్టే అర్థమైందని పలువురు విమర్శించా రు. తెలుగు తమ్ముడు దాడులు చేసుకుంటున్న విషయం తెలుసుకున్న వెంటనే కలసపాడు ఎస్సై తిమోతి తన సిబ్బందితో అక్కడికి చేరుకొని తెదేపా కార్యకర్తలకు సర్ది చెప్పి అక్కడి నుంచి పంపించేశారు విషయం తెలుసుకున్న వెంటనే పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు హుటాహుటిన కలసపాడు చేరుకొని తెదేపా కార్యాలయంలో వెళ్లారు ఆయన అక్కడ ఉన్న పార్టీ పరిశీలకులు ఇరువర్గాల నాయకులతో మాట్లాడి సమస్యను సద్దుమణిగించారు ఘర్షణకు కారణమైన కొందరిని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి మందలించారు అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే అల్లర్లకు పాల్పడి న తెలుగు తమ్ముళ్లపైరౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు..

# సైబర్ మోసాల పై వీడియో రూపంలో అవగాహన



**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని గుణకణ పల్లె, గ్రామంలో గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రజలకు ఒక వీడియో రూపంలో సైబర్ మోసాల గురించి ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలోనూ చదువు రాని వారు ఉంటారు వారికి సైబర్ మోసగాళ్ల గురించి పూర్తిగా వీడియో రూపంలో స్పష్టంగా చూపించడం జరిగిందన్నారు. పులివెందుల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారు దివాకర్ మాట్లాడుతూ సైబర్ మోసాల గురించి ప్రొజెక్టర్ ద్వారా గ్రామ ప్రజలకు ఆధార్,వివరాలు పాన్ ,కార్డు, వివరాలు,బ్యాంకు ఏటీఎం, లావాదేవీల వివరాలు ఎవరికి పంపకూడదని అలాగే కాలేజీ స్టూడెంట్స్కు ఫోన్ పే, యూపీఏ ,ద్వారా జరిపే లావాదేవీల పైన జాగ్రత్తగా ఉండాలని,వాట్సాప్ వీడియో కాల్ ద్వారా జరిగే హాని ట్రాప్ గురించి అవగాహన కల్పిస్తుంటామని వారు తెలిపారు. అహగాహన కల్పించడం, కాలేజీలలో స్టూడెంట్స్‌కు ఫోన్ పే, యూపే, ట్రాన్సాక్షన్ల పైన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాశ్యత కేంద్రం సీనియర్ కౌన్సిలర్ దివాకర్, గుణకన పల్లె, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివ కుమార్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలు కావద్దు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** యువత మత్తుకు బానిస కావద్దని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మండల ఎంపీడీఓ కార్యాలయం నుండి రాయల్ కూడలి వరకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ మరియు మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కళాశాల మరియు స్కూల్ నుండి వచ్చిన విద్యార్థులతో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గాన్ని డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తయారు చేయాలని విద్యార్థులు మత్తుకు బానిసలు కాకూండా ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. మత్తుతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉన్నత చదువులు చదివి అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తుకు బానిస కాకుండా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అలాగే ఎవరైనా మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లయితే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి చెబితే వాళ్ల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మార్వో రాజసింహ నరేంద్ర, మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి, కాజీపేట సీఐ మోహన్, మైదుకూరు నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి హాజరైన ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది,టీడీపీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,మునిసిపల్ ఛైర్మెన్ మాచునూరు చంద్ర, దువ్వూరు మండల అధ్యక్షులు బోరెడ్డి రమణా రెడ్డి,భీముడు, చాపాడు మాజీ మండల అధ్యక్షులు యాపర్ల వెంకటసుబ్బారెడ్డి,లక్ష్మి నారాయణ, పాల మాబు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్తు పదార్ధాలకు బానిసలు కావొద్దు

## అవగాహన ర్యాలీలో ఎస్ఐ వెంకటరమణ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గంజాయి రహిత మత్తుపదార్థాలకు యువత ప్రజలు బానిసలు కాకూడదని గురువారం విద్యార్థులతో కలిసి రాజుపాళెంఎస్ఐ వెంకటరమణ అవగాహన ర్యాలీని నిర్వహించారు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన జడ్పీ హైస్కూల్ నుండి రాజుపాళెంలో ఈ ర్యాలీ జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస కావద్దని విద్యార్థులు యువత ప్రజలకు పిలుపునిచ్చారు మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు బానిస కాకుండా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు మంచి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు మత్తు పదార్థాల వల్ల చాలామంది జీవితాలు నాశనం అయ్యాయని డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు గంజాయి గురించి తెలిపే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు ఆ సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్1972కు తెలపాలన్నారు ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మత్తుపదార్ధాల భారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

## అర్బన్ సీఐ రాజగోపాల్, బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు, మున్సిపల్ కమిషన్ నరసింహారెడ్డి. అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** మత్తుపదార్ధాలకు యువత దూరంగా ఉండి మీ జీవితాలు నాశనం చేసుకోవద్దుఅనిఅర్బన్ సీఐ రాజగోపాల్, బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు, మున్సిపల్ కమిషన్ నరసింహారెడ్డి, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ. తెలిపారు. మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగ గురువారం బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కాకూడదు అంటూ అధికారులు విద్యార్థులుభారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బద్వేల్ పట్టణంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద మాదకద్రవ్యాల వినియోగంపై పట్ల కలువు నష్టాల గురించి విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించిన పోలీసులు.ముఖ్యంగా విద్యార్థులు యువత జాగ్రత్తగా ఉండాలని మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అంటూ విద్యార్థులకు పోలీసులు సూచనలు ఇచ్చారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఇది సమాజంలో మాదకద్రవ్యాల నివారణకు, వాటి నుంచి యువతను దూరంగా ఉంచడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన సామాజిక చొరవతో ప్రజల్లో చైతన్యం నింపేలా, పోలీసులు, డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ప్రజా సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం నాలుగు రోడ్లు కూడలి నందు మానవహారం లోఅధికారులు ప్రజలు విద్యార్థులచే మధుపదార్థాలు చేపట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు ప్రజా సంఘాలు విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రగ్స్ తో జీవితం అంధకారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** డ్రగ్స్ వాడకంతో జీవితం అంధకారం అవుతుందని డీఎస్పీ పూతి భావన తెలిపారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వాడుక మరియు రవాణా వ్యతిరేక నివారణ దినోత్సవం సంధర్భంగా పట్టణంలో ర్యాలీ, అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ లో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూర్ మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్రా రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రూపానంద్, ప్రొద్దుటూరు ఎక్సైస్ అడిషనల్ సూపరింటెండెంట్ వినోద్, ఎన్టీఆర్ వైద్య సేవ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో మూగబోయిన నిఘా నేత్రం

## కనీసం వసతులకు నోచుకోని ఆర్టీసీ బస్టాండ్





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సుల నిలుపుదల స్థలంలో నిఘా నేత్రం మూగబోయింది. దీంతో బస్టాండ్ ఆవరణంలో చిన్నపాటి చోరీలకు అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి మూగబోయిన నిఘా నేత్రాన్ని సరిచేయాలని పలువురు ప్రయాణికులు కోరుతూ ఉన్నారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో సుమారు 9000 కు పైగా కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ నాలుగు రోడ్డు కూడలిలో ఆర్టీసీ బస్టాండ్ తాత్కాలికగా బస్సుల నిలుపుదల కోసం ఏర్పాటు చేశారు. ఎర్రగుంట్ల కేంద్రం నుంచి పులివెందుల తాడిపత్రి, అనంతపురం, కడప, బెంగళూరు, ప్రొద్దుటూరు హైదరాబాదు, విజయవాడ, నెల్లూరు, తదితర ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసులు ఉన్నాయి. ఇక్కడ నుంచి పెద్ద ఎత్తున ప్రయాణికుల రాకపోకలు కూడా జరుగుతూ ఉంటాయి. బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మూగబోయినవి, దీంతో బస్సులు రద్దీగా ఉన్న సమయంలో చిన్నపాటి చోరీలు జరుగుతున్నాయి. వాటిని నియంత్రణ చేయడానికి మరియు దొంగలను పట్టుకోడానికి ఇక్కడ సీసీ కెమెరాలు ఉన్న లేనట్టుగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. సిసి కెమెరాలు అలంకారప్రాయంగా ఉన్నాయి . దీన్ని మరమ్మత్తు చేయాలని స్థానిక పోలీస్ అధికారులు కూడా ఆర్టీసీ పొద్దుటూరు డిపో అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. అయితే వారు పట్టించుకోలేదని స్థానిక పోలీస్ అధికారులు అంటున్నారు. ఇటీవల వారం కిందట ఆర్టిసి బస్సు ఎక్కడానికి వచ్చిన ప్రయాణికుల బ్యాగును కొందరు దొంగలు చోరీ చేశారు. ఈ విషయంపై వారు వెంటనే పోలీస్ స్టేషన్కు వెళ్లి సిసి కెమెరాలు చూడాలని ప్రయత్నం చేశారు. అక్కడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాలుకు సంబంధించి రికార్డు లేదని కేవలము ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో సీసీ కెమెరాలు అక్కడే రికార్డు అయ్యే విధంగా ఉన్నాయని పోలీస్ సిబ్బంది సూచించారు. సీసీ కెమెరాలు అలంకాంˊప్రాయంగా ఉన్నట్లు తర్వాత తేలింది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి నిఘానేత్రాన్ని సరిచేయాలని ప్రయాణికులు కోరుతూ ఉన్నారు.

**ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అధ్వానంగా మరుగుదొడ్లు**

బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు చాలా అద్వానంగా ఉన్నాయి. ఇక్కడ సరైన నియంత్రణ లేకపోవడంతో మరుగుదొడ్లు ప్రయాణికులకు అందుబాటులో లేవని తెలుస్తోంది. అయితే స్థానికులు వీటిని ఉపయోగించకుండా బయట ఖాళీ స్థలంలో బహిర్భూమికి వెళుతున్నట్లు పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడ సులభ్ కాంప్లెక్స్ పద్ధతిలో మరుగు దొడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ద్విచక్రాలు వాహనాల పార్కింగ్ స్థలంగా మారినాటి బస్టాండ్ ఆవరణం**

ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలంగా మారింది. బస్టాండ్ వెనక వైపున నో పార్కింగ్ బోర్డు ఉన్న అక్కడ ద్విచక్ర వాహనాలు నిలబదల చేస్తూ ఉన్నారు. వీటిని నియంత్రించే అధికారి ఇక్కడ కరువయ్యా అన్నట్లు తెలుస్తోంది. అంతేగాక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో టిఫిన్ సెంటర్లో అధికంగా ఉన్నాయని వీటి నియంత్రంచాల్సిన అధికారులు లేరని తెలుస్తోంది. కొందరు అనధికారికంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఏకంగా స్థలాలను ఆక్రమించుకొని బంకులు ఏర్పాటు చేసుకున్నారు. వీటి వల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతుందనే పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రొద్దుటూరు ఆర్టీసీ డిఎం ను సూర్య ప్రతినిధి వివరణ కోరగా..**

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో జరుగుతున్న విషయాలపై సూర్య ప్రతినిధి ఎవరైనా కోరగా పొద్దుటూరు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. సీసీ కెమెరాల మరమత్తులు చేర్పించా మన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న అనధికారికంగా టిఫిన్ సెంటర్లను ఇతర దుకాణాలను తొలగిస్తామన్నారు. నో పార్కింగ్ బోర్డులో ఉన్న వాటిని కూడా తొలగించే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణికులకు అన్ని సదుపాయాలు ఉండే విధంగా తగుచర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు, అన్నదానం




**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లా డుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు, కోత లేకుండా అన్నదాత సుఖీభవ అమలు చేయాలి

## డికేటి, చుక్కల భూములు, కౌలు రైతులకు వర్తింప చేయాలి

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** అన్నదాత సుఖిభవ పథకాన్ని ఆంక్షలు, కోతలు లేకుండా అమలు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు.. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కూటమి మేనిఫెస్టోలో ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే తొలి ఏడాది 2024-25 ఒక్క పైసా కూడా ఆర్థిక సాయం చేయలేదన్నారు. ఈ ఏడాది కూడా ఆ పథకం అమలు కాలేదన్నారు. సమాచారం మేర లబ్ధిదారుల ఎంపికలో అనేక ఆంక్షలు విధించినట్లు తెలుస్తోందన్నారు. డికేటి, చుక్కల భూములు, కౌలు రైతులను తొలగించినట్లు తెలుస్తోందని, 2024, జనవరిలో 53.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ కాగా, ప్రస్తుతం 45,64005 మంది మాత్రమే అర్హులైనట్లు తెలుస్తోందన్నారు. ఆంక్షలు, కోతలు లేకుండా డికేటి, చుక్కల భూములు, కౌలు రైతులకు వర్తింప చేయాలని, అలాగే గతేడాది ఇవ్వాల్సిన రూ. 20 వేలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నజీర్, అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

## అంబేద్కర్ మహా గురుకులం పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు గురువారం మండలంలోని తోట్లపల్లె గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రలో విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థులకు అవసరమైన విద్యా కానుకలను అందిస్తున్నారు. అవసర మైన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. అనంతరం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన నాలుగు రోడ్ల సెంటర్లో రోడ్డు విస్తరణ తాత్కాలిక మ్యాపును అధికారులతో చర్చించారు. బస్సు షెల్టర్, డ్రైనేజీ మఠంలో మరికొన్ని జరగవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, పిఆర్‌డిడి మధు, ఎస్సై శివప్రసాద్, మండల తెలుగుదేశం నాయకులు వెల్లటూరు సాంబశివారెడ్డి, చిలమల నారాయణ యాదవ్, మేకల సుధాకర్‌యాదవ్, పూజా శివయ్య యాదవ్ ,నాగయ్య యాదవ్, బోలా శ్రీను, నరసింహ గౌడ్, ఆవుల దస్తగిరి, ముదుమాల టిడిపి నాయకుడు రమణయ్య ఉన్నారు.

## విద్యార్థులు మత్తుకు బానిస కావొద్దు : ఎస్సై తిమోతి



**కలసపాడు మేజర్ న్యూస్** ప్రతి సంవత్సరం, జూన్ 26వ తేదీని 'అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినం'గా పాటిస్తారు. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల నివారణ గురించి మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలు, ఎదుర్కొనే పరిణామాలు, సంబంధిత చట్టం "నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సస్ ఆక్ట్-1985" పై అవగాహన ఏవిధంగా వాటి నివారణకు 112 కి ఫోన్ చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి అందరూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే దిశగా కృషి చేయాలని వీటి గురించి అవగాహన ప్రోగ్రామ్ను కలసపాడులో ఏస్.కె జూనియర్ కాలేజీలో శ్రీ షిరిడి సాయిబాబా కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అని కలసపాడు ఎస్ఐ తిమోతి తెలిపారు కాలేజీ సిబ్బంది ఐటిఐ సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# ఖరీఫ్ పంటలకు బీమా చేయించండి



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె-1,2 రైతు సేవా కేంద్ర పరిధి లోని రైతులు ఖరీఫ్-2025, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం వాతావరణ ఆధారిత పంట బీమా పథకం ద్వారా ఖరీఫ్ పంట కాలంలో వరి, కంది, జొన్నలు, మినుములు, పసుపు, ఉల్లి, పత్తి, వేరుశనగ, బత్తాయి, అరటి సాగు చేసే రైతులు తమ వంతు బీమా పరిహారాన్ని బ్యాంక్‌లు, సీఎస్సీ సెంటర్లు, పోస్ట్ ఆఫీసుల ద్వారా చెల్లించాలని అధికారి సాయి కుమార్ తెలిపారు. పత్తి, వేరుశనగ, బత్తాయి, అరటి సాగు చేసే రైతులు తమ వంతు బీమా పరిహారాన్ని జూలై 15 తేదీ లోపల చెల్లించాలని, వరి, కంది, జొన్నలు, మినుములు, పసుపు, ఉల్లిసాగు చేసే రైతులు తమ వంతు బీమా పరిహారాన్ని జూలై 31 తేదీ లోపల చెల్లించాలని గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ తెలిపారు. రైతు చెల్లించాల్సిన ప్రీమియం వాట 1 ఎకరానికి వరి - రూ. 84, కందులు-రూ.36, జొన్నలు-రూ. 38, మినుములు-రూ.38, పసుపు-రూ.180, ఉల్లి -రూ.90, పత్తి -రూ.2000, వేరుశనగ - రూ.560, బత్తాయి - రూ. 2750, అరటి - రూ. 3025, పంట నాటిన ధ్రువీకరణ పత్రం కొరకు మీ పరిధిలోని రైతు సేవా కేంద్ర అధికారిని సంప్రదించండి

# సమస్యలపై సత్వరమే పరిష్కారం

## సర్పంచ్ చొరవ పట్ల ప్రజలు హర్షం



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భరత్ నగర్‌లోని ప్రాంతంలో మురికి కాలువ నిండి, ఆ నీరు రోడ్లపై ప్రవహిస్తోందని ప్రజలు ఈ సమస్యని సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే పారిశుధ్య కార్మికులకు పంపించి సత్వరమే పరిష్కారాని చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే శాస్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ని విన్నవించారు. త్వరలోనే పరిష్కార మార్గం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు.

# ఎక్సలెంటెంట్ నాగార్జున స్కూల్, జీవన జ్యోతి పాఠశాలలపై చర్యలేవి?

## ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షుడు దినేష్

**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలోని నాగార్జున స్కూల్, జీవనజ్యోతి పాఠశాలలో కనీస వసతులు కూడా లేవని ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు సి.దినేష్ కుమార్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు ఎల్.నరేష్ పులివెందుల ఎంఈఓల దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకి చదువు చెప్పడానికి సరైన తరగతి క్లాస్‌లు లేవు, పిల్లలు ఆడు కోవడానికి కనీసం ప్లే గ్రౌండ్ పిల్లలు ఉండే హాస్టల్‌లో సరైన  సదుపాయాలు, తినే భోజనం కూడా సరిగా లేదని ఇటువంటి స్కూల్స్‌కి హాస్టల్స్ కి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు అని ప్రశ్నించారు. విద్యార్థులకి కనీస సదుపాయాలు కల్పించకుండా ఉన్న ఈ ప్రైవేట్ స్కూల్స్ పైన కార్పొరేట్ స్కూల్స్ పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సదుపాయాలు లేని ఈ స్కూళ్ళు దగ్గరకి విద్యార్థి సంఘ నాయకులైన మేము వెళితే వాళ్లకి విద్యార్థి సంఘాలతో ఎలా మాట్లాడాలో కూడా తెలియడం లేదు ఈ సమస్యలన్నీ మేము అధికారులకి తెలియచేస్తాము అని చెప్తే ఎవరినో పెద్ద మనుషులని తెచ్చి భయపెట్టాలని చూస్తున్నారు అన్నారు. ఈ పాఠశాలలకు ఫైర్ ఎక్విప్మెంట్ ఫైర్ డిపార్ట్మెంట్ పర్మిష కూడా ఉందో లేదో తెలియదు. విద్యార్థులు చదువుకునేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగితే ఎటువంటి ఎక్విప్మెంట్లు లేవు  విద్యార్థులు కూర్చునే తరగతి క్లాస్‌లోకి వర్షం పడితే వర్షపు నీళ్లువెళుతున్నాయి. ఒక హాస్టల్ పర్మిషన్ లేదు కానీ హాస్టల్స్ నడుపుతున్నాయి. వీటిపైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.




# 8 వసంతాలు సినిమా బ్యాన్ చేయాలి

## బ్రహ్మణ మహా సంఘం అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ



**వేంపల్లె మేజర్ న్యూస్:** మైత్రి మూవీస్ పతాకంపై రూపొందించిన 8 వసంతాలు సినిమా ను రాష్ట్ర ప్రభుత్వం బ్యాన్ చేయాలని అఖిల భారత బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైత్రి మూవీస్ పతాకం నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవి శంకర్, డైరెక్టర్ ఫణీంద్ర నరిశెట్టి కలిసి ఆ సినిమా చిత్రికరించారని, చిత్రికరణలో పవిత్రమైన కాశీ క్షేత్రంలో ఒక ఫైట్ సన్నివేశం పెట్టారన్నారు. ఆ సన్నివేశంలో బ్రహ్మణుడు, ముస్లిం కలిసి ఒక మహిళ ను రేప్ చేసే సన్నివేశం పెట్టడం సరికాదన్నారు. ఆ ఫైట్ సీన్స్ లో కూడా కబేళాలు పెట్టడం శోచనీయమన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కాశీలో ఇలాంటి దృశ్యాలు ఉన్నట్లు పెట్టి సినిమాలు తీయడం సరైంది కాదన్నారు. బ్రహ్మణుల, హిందూవుల మనోభావాలు దెబ్బ తీసే సినిమాలను విడుదల చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సినిమా ఓటిటిలో కూడా రిలీజ్ కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వీరిపై కేసులు నమోదు చేయాలని, పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కేసీ కెనాల్  అలుగు వంకపై చెక్ డ్యామ్ కు భూమి పూజా..!

## టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామ సమీపంలోని కేసీ కెనాల్ అలుగు వంకపై చెక్ డ్యామ్ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి భూమి పూజా చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేసీ కెనాల్ అలుగు వంక చెక్ డ్యామ్ కు 8 లక్షలు నిధులు మంజూరైనట్లు కేసీ కెనాల్ ఏఈ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, కేసీ కెనాల్ నీటి సంఘం చైర్మన్ కోనేటి హరి, దువ్వూరు టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ ఆధ్వర్యంలో దువ్వూరు మండలం ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, ఎన్. రాజశేఖర్ రెడ్డి,ఎరువ సుబ్బారామిరెడ్డి,శెట్టి నాగరాజు యాదవ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



# ధైర్యంగా ఉండండి అన్ని విధాల అండగా ఉంటాం

## మైనర్ బాలురలను పరామర్శించిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్** ఇటీవల పులివెందులలో టీడీపీ తోరణాలు తొలగించారనే నెపంతో అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి జువైనల్ హోమ్ జైల్‌కు పంపిన మైనర్ బాలురు మంగళవారం సాయంత్రం బెయిల్‌పై విడుదల అవ్వడంతో వైఎస్సార్సీపీ నాయకులు మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వారి తల్లి తండ్రులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, మైనర్ బాలురకు తగిన న్యాయ పరంగా అన్ని విధాలుగా సహాయం అందిస్తామని, చదువు మీద ద్యాస పెట్టి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హోల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి, విద్యార్థి విభాగం నాయకుడు జస్వంత్ రెడ్డి, వైసిపి నాయకులు కిరణ్, మోట రామచంద్ర, రాజశేఖర్ , విష్ణు, కుళ్లాయప్ప పాల్గొన్నారు

# మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దు

## నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంతో డ్రగ్స్ నివారణపై అవగాహన

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:**  ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగము అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎర్రగుంట్ల పట్టణంలో పోలీస్ ఎక్సైజ్ రెవెన్యూ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల అర్బన్ సీఐ నరేష్ బాబు తహసిల్దార్ శోభన్ బాబు, మున్సిపల్ కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ నషాముక్త భారత్ అభియాన్ ఈగల్ వారి కార్యాచరణలో భాగంగా వాకతాన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల  నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.  కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు అవ్వ కుండా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాయన్నారు. మత్తు పదార్థాల వాడకం వలన మెదడు పనితీరు తగ్గిపోవడం, కాలేయం దెబ్బతినడం, గుండె సంబంధిత వ్యాధులు రావడం, మానసికంగా ఒత్తిడికి లోనవ్వడం జరుగుతుందన్నారు. కుటుంబ సంబంధాలు తెగిపోవడం, విద్య, ఉద్యోగాలకు నష్టం కలగ డం, నేరాలకు లోనవ్వడం, రోడ్డు ప్రమాదాల బారిన పడటం ఇలా అనేక విధాలుగా నష్టపోతారని తెలిపారు. వాటి జోలికి వెళ్లకుంటే, మత్తును వదిలేస్తే ఆర్థిక పరిస్థితితో పాటు, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. డ్రగ్స్ సేవించే ప్రదేశాలలో మఫ్టీలో పోలీసులు నిఘా ఉంటుందని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్లు 1972, 14446 ఏర్పాటు చేయడమైనదని, ఎటువంటి సమాచారం అయినా ఏ సమయంలో అయినా తెలియజేయవచ్చు అన్నారు. కలెక్టర్, ఎస్పీ  ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సిఐ మహమ్మద్ రఫీ, ఎక్సైజ్ సీఐ గోపీకృష్ణ, కొండా పురం, తాళ్లపోద్దుటూరు , కలమల్ల , ఎర్రగుంట్ల ఎస్సైలు ప్రతాపరెడ్డి, రిషికేశవరెడ్డి, సునీల్ కుమార్, నాగ మురళి, వైద్య సిబ్బంది, జూనియర్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత అవకాశాలను సద్వినియోగపరచుకోవాలి

## మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్

**పులివెందుల మెజార్ న్యూస్** నిరుద్యోగ యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉండి పొదుపు సంఘం సభ్యులుగా ఉన్న 44 మంది మహిళలకు మున్సిపల్ కమిషనర్ డి రాముడుతో కలిసి డి.జె.పథకం కింద డి.వైస్ .లు పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా దాదాపు 200 రకాల ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతాయని అన్నారు.చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుర్వాసనతో ఇబ్బందులు

## పారిశుధ్యం పడక వేసిన కణం పల్లె



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల మండలంలోని కణం పల్లె గ్రామం పులివెందులకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది అయితే ఈ గ్రామ ప్రజలు గత కొన్ని రోజులుగా గ్రామంలో జీవనం గడపాలంటేనే ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉండటం వల్ల దుర్గంధంతో ముక్కులు మూసుకొని జీవనం గడపాల్సి వస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని గ్రామంలోని ప్రజాప్రతినిధులు కూడా మాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలోని సర్పంచ్ కానీ వార్డు మెంబర్లు కానీ జడ్పీటీసీ ఎంపీటీసీ ఇతరులు ఎవరు కూడా తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఫలితంగా పారిశుధ్యం పడక వేసిందని కణంపల్లె గ్రామ వాసులు పేర్కొంటున్నారు. ఇక అదికారులైతే తమ గ్రామం వైపు రావడమే మానేశారని అంటున్నారు.ఏది ఏమైనా ఇళ్లలో నుంచి వచ్చే నీటి వల్ల వీధులన్నీ బురదమయమై నడుచుకుంటూ వెళ్లాలంటేనే భయం వేస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు ఇంకొంత మంది ఆ బురదలో నడుచుకుంటూ వెళ్లి కింద పడుతున్నారని చిన్నపిల్లలు అయితే మరి ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా కూడా ఫలితం లేదని కనీసం ఉన్నతాధికారులైన తమ గ్రామాన్ని పరిశీలించి మురుగినీటిని మళ్లించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## ఎస్సై తిరుపాల్ నాయక్




**వేంపల్లె మేజర్ న్యూస్:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీటిని అరికట్టేందుకు అవగాహన కల్పించారు. విధ్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విధ్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వ్యసనం ఒక ప్రాణాంతక వ్యాధి అని, ధీర్ఘకాలం పాటు వ్యసనానికి బానిసై ఉనికి కోల్పోతారన్నారు. వీటి వల్ల శారీరక, మానసిక తీవ్ర ఒత్తిడికి గురైవతారన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో కలిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా. సతీష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి

## ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ కుమార్



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ శరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎర్రగుంట్ల మార్బ్ భవన్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు అయితే జాబ్ కాలండర్ గురించి ఊసే లేదన్నారు . ముఖ్యమంత్రి పెట్టిన మొదటి సంతకం పెట్టి హామీ నెరవేరుస్తామని చెప్పి సంవత్సరం రోజులవుతున్న ఈ రోజు వరకు డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి కాలేదన్నారు సూపర్ సిక్స్ అమలు చేశామని గట్టిగా మాట్లాడితే సరిపోదు అన్నారు అమలు చేశారా లేదా అని పాలకులు కాదు ప్రజలు చెప్పాలన్నారు . రాష్ట్రంలోని వివిధ శాఖలలో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు అయితే వాటిని భర్తీ చేయకుండా కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ ఇతర పేర్లతో చాలీచాలని జీవితాలతో అధికార పార్టీ అనుకూలమైన వ్యక్తులను ఉద్యోగాలలో నియమించుకుంటున్నారన్నారు . అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానం వలన శ్రమ దోపిడీతోపాటు సామాజిక న్యాయం కోసం రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు కూడా అమలు కావని దీంతో పీడత వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మూడు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో యువత పోరుబాట పట్టక తప్పదని తెలిపారు ఈ సమావేశంలో మల్లికార్జున, శివ,ప్రసాద్,బహదూర్, రఫీ, రాయచోటి మహేశ్వర, పెద్ద భాష, ప్రసన్నకుమార్ , పాల్గొన్నారు

# సూర్య దినపత్రిక వార్త కథనానికి స్పందించిన జిల్లా వైద్యాధికారి



**పులివెందుల మేజర్న్యూస్** పత్రికల్లో 25 తేదీన వ్యాక్సిన్ వల్ల చిన్నారికి సమస్య తలెత్తింది అన్న సంఘటన పత్రికల్లో ప్రచురణ కారణంతో అందుకు వెంటనే జిల్లా వైద్యాధికారులు స్పందించి చెన్నారెడ్డి కాలనీ లో ఉంటున్న రేణుక ఇంటి దగ్గరికి వెళ్లి చిన్నారి ని ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ప్రమాదం లేదని చిన్నపిల్లలకి వ్యాక్సిన్ వేసినప్పుడు వాపు అనేది సహజమని కొందరికి వెంటనే తగ్గుతుందని కొందరికి నెమ్మదిగా తగ్గుతుందని భయపడాల్సిన పని ఏం లేదని చిన్నారి తల్లికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డాక్టర్ ఖాజా, ముని రెడ్డి, హెల్త్ డిపార్ట్మెంట్ సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరుమామిళ్ల పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు యువతకు పోలీసులు అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, వాటిని దూరంగా ఉండాలని, ముత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అని తెలిపారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసై నేరాలకు పాల్పడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్యులు, పోరుమామిళ్ల టిడిపి మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ మాజీ అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు చెన్నరాయుడు ఎంపిటిసి కల్వకురి రమణ మాజీ ఎంపిటిసి ప్రతాప్ సీతా వెంకట సుబ్బయ్య కరీముల్లా అన్వర్ మాజీ సైనికులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పరామర్శ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరుమామిళ్ల పట్టణం ముస్లిం కోట వీధికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ హమీద్ ఇటీవల రెండు కాళ్లకు వైద్య చికిత్స చేయించారు. అనంతరం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం హమీద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ సీఎం భాష, జడ్పిటిసి ముత్యాలప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాశ్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్‌భాషా, జిల్లా మేధావి కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రవి చంద్రారెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కమిటీ కార్యదర్శి సిద్ధమూర్తి రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఇషాక్, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్, సెల్ పాయింట్ భాష, యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**పులివెందుల మేజర్ న్యూస్** ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం నిర్వహించి మాదకద్రవ్యల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ మారకద్రవ్యాలు యువతపై దుష్ఫలితాలు కలగచేస్తాయని తెలియజేశారు. సనాపుల్ల మాట్లా డుతూ మత్తులో జగత్తు.. జీవితం చిత్తు అవుతుందని, మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగిస్తాయని, ఇది ఒక ప్రమాదకరమైన వ్యసనమని తెలియపరిచారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్వీర్యం అవుతున్నారు. వీటికి బానిసైతే వీటిని సంపాదించడానికి ఎంతటి ఆకృత్యాలు నేరాలు చేయడానికి వెనుకాడరని వివరించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, పూల అంగళ్లు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ, డాక్టర్ ఎస్.సుగుణ, డాక్టర్ కె. విజయ లక్ష్మి, డాక్టర్ రాధిక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# కడప నూతన ఏడిని కలిసిన జాప్ నేతలు



**కడప టౌన్ మేజర్ న్యూస్:** కడప జిల్లా నూతన సమాచార శాఖా ఏడిగా పదవి బాధ్యతలు ను చేపట్టిన పద్మజా, డివిజనల్ పిఆర్ఓ సునిల్ కూమార్‌ను గురువారం జర్నలిస్ట్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపా ధ్యక్షుడు సి. రాజారెడ్డి, జాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జార్జీ, జిల్లా నాయకులు ఎస్వీ రమణ, పి.గంగయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల బుకే ఇచ్చి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులుకు సమాచార శాఖాధికారులకు,మంచి సత్ సంబంధాలు కలిగి ఉండాలని కోరారు, అలా ఉన్నప్పుడే ఇరువురు కూడా తమ ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారని తెలిపారు. కావున ఈ విషయంలో మీ సహకారం మాకు, తమ సహకారం మీకు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, కార్యక్రమాల సమాచారాన్ని త్వరగా పాత్రికేయులకు తెలియజేస్తామని ఏ.డి పద్మజా అన్నారు.

# జోనల్ మలేరియా నివారణ అధికారిని కలిసిన ఉద్యోగులు



**కడప టౌన్ మేజర్ న్యూస్:** నూతన జోనల్ మలేరియా నివారణ అధికారి డాక్టర్ జమాల్ బాషా ను గురువారం పలువురు ఉద్యోగులు వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు.ఆయనకు పూల బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ జమాల్ బాషా గతంలో జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేశారు.సౌమ్యునిగా, ఉత్తమ వైద్యాధికారిగా ఆయనకు పేరుంది.రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా తిరిగి వైఎస్సార్ కడప జిల్లాకు రావడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కడప జిల్లా మలేరియా అధికారి మనోరమ, ఏఎంవో వెంకటరెడ్డి,ఎం.సుబ్బరామయ్య, శివకుమార్, ఎం. ఓబులేసు, శ్రీనివాసులు, ఎల్టీ హుస్సేన్, ఎంపీహెచ్ఎస్ సూపర్వైజర్ ఇంతియాజ్, సిబ్బంది వర్రా.విజయకుమారి తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎంవివి ప్రసాద్, ఎం.పి.హెచ్.సి.ఓ బాల పుల్లయ్య, నిత్య పూజయ్యలు కలసి డాక్టర్ జమాల్ బాషాకు బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మలేరియా నివారణకు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ బాషా వారికి సూచించారు

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం యువతను కాపాడుకుందాం

## ఎస్ఐ విద్యాసాగర్



**కమలాపురం మేజర్ న్యూస్** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని కమలాపురం పోలీస్ శాఖ, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సబ్ఇన్స్పెక్టర్, ఏ.విద్యాసాగర్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ చేతులు మీదుగా మాదకద్రవ్యాల పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. పోస్టర్స్‌ను ఆటోలకు అతికించడం ద్వారా యువతకు అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని అలాగే కమలాపురం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉమేష్ చంద్ర, శీలం శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో వజ్రాయుధం ఆర్‌టిఐ చట్టం

## ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం– 2005 అనేది ప్రజల చేతిలో వజ్రాయుధమను అని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి అన్నారు. గురువారం ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కార్యాలయం, శ్రీరాములపేట సచివాలయంలో, ముద్దనూరు రోడ్డు సచివాలయంలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి, అవినీతి రహిత పాలనను ప్రజలకు అందించుటకు భారత పార్లమెంటు 2005 జూన్ 15వ తేదీన సమాచార చట్టం ను ఆమోదించి, 2005 అక్టోబర్ 12వ తేదీన అమలు చేయబడిందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. సమాచారం కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి నుండే ఒక దరఖాస్తు ద్వారా 30 రోజుల్లో కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పుల్లయ్యతో పాటు సిబ్బంది ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్‌కు శివాలయం అభివృద్ధిపై ఎమ్మెల్యే మాధవిరెడ్డి వినతి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** నగరం మృత్యుంజయ కుంట శివాలయం అభివృద్ధికి టీటీడీ ఆర్థిక సహకారం అందించా లని, టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడుకు గురువారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డితో కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్, దీనిపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజల సంక్షేమానికి పని చేస్తా

## ఎంపీడీవోగా రామనాథరెడ్డి బాధ్యతలు



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ని ప్రజల అవసరాలు గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించడమే కాకుండా సంక్షేమానికి పాటుపడతానని ఎంపీడీవో ఎం.రామనాథరెడ్డి పేర్కొన్నారు గురువారం రాజుపాళెంఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఇంచార్జిగా ఉన్న ప్రొద్దుటూరు ఎంపీడీవ ఎస్ సూర్యనారాయణ రెడ్డినుంచి బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా రామనాథరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసంరోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తామన్నారు అర్హులైన వారందరికీ ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు



# అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో హోమాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణ నడిబొడ్డున సాక్ష్యాత్తు అగస్త్య మహాముని చే ప్రతిష్ఠితమైన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ ఈ.ఓ.మరియు సహాయ కమీషనరు జే.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుం జయ మహా హోమాలు నిర్వహించారు.

# వర్షాకాలం... అంటువ్యాధులతో జాగ్రత్త

## నివారణ చర్యలు పాటిస్తే.. రక్షణ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: అంటు వ్యాధులు అంటే బయటి నుండి మీ శరీరంలోకి ప్రవేశించే హానికరమైన జీవుల (వ్యాధికారకాలు లేదా సూక్ష్మక్రిములు) వల్ల కలిగే అనారోగ్యాలు . అంటు వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మక్రిములలో వైరస్‌లు , బ్యాక్టీరియా , శిలీంధ్రాలు, పరాన్నజీవులు మరియు అరుదుగా ప్రియాన్‌లు ఉంటాయి. మనందరికీ అంటు వ్యాధులు వస్తాయి. మీరు వాటిని సూక్ష్మజీవులను పీల్చడం ద్వారా (ఎవరైనా దగ్గిన తర్వాత లేదా తుమ్మిన తర్వాత వంటివి), కీటకాలు కాటు నుండి, కలుషితమైన ఆహారం నుండి మీ చుట్టూ ఉన్న వాతావరణం నుండి పొందవచ్చు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు (జలుబు, ఫ్లూ మరియు కొవిడ్ వంటివి), కడుపు ఫ్లూ, మరియు పాదాల ఫంగస్ కూడా అంటు వ్యాధులకు ఉదాహరణలు.

అంటు వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి?

వివిధ రకాల ఇన్ఫెక్షన్లు వివిధ మార్గాల్లో వ్యాపిస్తాయి, వాటిలో:


1. మీరు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వ్యక్తి నుండి వ్యక్తికి
2. ముద్దు పెట్టుకోవడం లేదా నోటి, ఆసన లేదా యోని సెక్స్ వంటి మరొక వ్యక్తితో సన్నిహిత సంబంధం నుండి
3. ఇతర వ్యక్తులతో పాత్రలు లేదా కప్పులను పంచుకోవడం ద్వారా
4. డోర్క్‌నాబ్‌లు, ఫోన్‌లు మరియు కౌంటర్‌టాప్‌ల వంటి ఉపరితలాలపై
5. అంటు వ్యాధి ఉన్న వ్యక్తి లేదా జంతువు నుండి వచ్చే మలం తాకడం ద్వారా
6. కీటకాలు లేదా జంతువుల కాటు ద్వారా
7. కలుషితమైన లేదా సరిగ్గా తయారు చేయని ఆహారం లేదా నీటి నుండి
8. కలుషితమైన నేల లేదా ఇసుకతో పనిచేయడం (తోటపని వంటివి) నుండి
9. గర్భిణీ స్త్రీ నుండి పిండం లేదా నవజాత శిశువుకు ( నిలువు ప్రసారం )
10 రక్త మార్పిడి, అవయవ/కణజాల మార్పిడి లేదా ఇతర వైద్య విధానాల నుండి

**అంటు వ్యాధుల లక్షణాలు**

అంటు వ్యాధుల లక్షణాలు వ్యాధి రకాన్ని బట్టి ఉంటాయి. ఫంగల్ ఇన్ఫెక్షన్లు సాధారణంగా మీ శరీరంలోని నిర్దిష్ట ప్రాంతాలలో దద్దుర్లు మరియు దురద వంటి లక్షణాలను కలిగిస్తాయి. వైరల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు మీ శరీరంలోని అనేక ప్రాంతాలలో లక్షణాలను కలిగి ఉంటాయి, అవి: చలి, దగ్గు, జీర్ణ లక్షణాలు ( వికారం , వాంతులు, విరేచనాలు), అలసట, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, ముక్కు కారటం లేదా మూసుకుపోవడం

**అంటువ్యాధులు – నివారణ**

అంటువ్యాధులు రాకుండా నివారించడానికి, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి అడ్డం పెట్టుకోవడం, సురక్షితమైన నీటిని ఉపయోగించడం, టీకాలు వేయించుకోవడం, మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి చర్యలు తీసుకోవాలి.



**అంటువ్యాధులు నివారణ చర్యలు:**

**చేతులు శుభ్రంగా కడుక్కోవడం:**

ఇది అంటువ్యాధులు రాకుండా నివారించడానికి చాలా ముఖ్యమైన మార్గం. భోజనం చేయడానికి ముందు, తర్వాత, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత, మరియు జంతువులను తాకిన తర్వాత చేతులు తప్పనిసరిగా సబ్బు మరియు నీటితో కడగాలి.

**దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి అడ్డం పెట్టుకోవడం:**

గాలి ద్వారా సంక్రమించే సూక్ష్మక్రిములను నివారించడానికి, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోటిని, ముక్కును రుమాలు లేదా టిష్యూతో కప్పుకోవాలి.

**సురక్షితమైన నీటిని ఉపయోగించడం:**

నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి, శుభ్రమైన, సురక్షితమైన నీటిని మాత్రమే త్రాగాలి.

**టీకాలు వేయించుకోవడం:**

కొన్ని అంటువ్యాధులను నివారించడానికి టీకాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పిల్లలకు మరియు పెద్దలకు సిఫార్సు చేసిన టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు.

**వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం:**

ఇంట్లో పరిశుభ్రత పాటించడం, ఇంట్లోకి దోమలు, ఈగలు రాకుండా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి:**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

# కడప రిమ్స్ (జిజిహెచ్)లో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు యన్.భైరవప్రసాదు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప రిమ్స్ (జిజిహెచ్) నందు పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు సక్రమంగా జీతాలు అందించాలంటూ అడిగినందుకు విధులనుండి తొలగించడాన్ని నిరసిస్తూ, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగ పోరుమామిళ్లలోని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీలో సెక్యూరిటీ గార్డ్స్ శానిటేషన్ కార్మికులు చాలామంది ఉన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ 160 మంది ఉన్నారు. ఈ మధ్యలో 40మందిని తీసుకున్నారన్నారు. వీరికి 16,000 నెలకు ఇవ్వాల్సింది. కానీ 10000 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో రిమ్స్ ను పరిశీలించడం జరిగింది అన్నారు. ఆ సందర్భంలో రిమ్స్ లోని కార్మికులు తమ సమస్యలను విన్నవించుకొనుటకు వినతిపత్ర రూపంలో డిప్యూటీ సీఎం విన్నవించుకోగా ఆ కారణంగా కాంట్రాక్టర్ బాల నారాయణరెడ్డి కార్మికులపై వారిని విధుల నుంచి తీసివేయడం జరిగిందని వారిపైన అకారణంగా తీసివేసిన కార్మికులకు మద్దతుగా సిఐటియు నెలరోజులుగా రిమ్స్ అధికారులను, లేబర్ అధికారులకు, కలెక్టర్, సబ్ కలెక్టర్ తెలియజేయగా విధులు లోకి తీసుకోమని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అయినా అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ బాలనారాయణరెడ్డిని వ్యవహార శైలిని ఖండిస్తూ పోరుమామిళ్లలో రిమ్స్ కార్మికులకు మద్దతుగా వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జిల్లా అధికారుల మాట కాంట్రాక్టర్ రెడ్డి ఏజెన్సీని బ్లాక్ లిస్టో పెట్టినప్పటికీ బాల నారాయణ రెడ్డికి రిమ్స్ అధికారులు కంటిన్యూ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ, మినిమం వేతనం ఇవ్వకున్నను రిమ్స్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణమని తెలిపారు. కార్మికులను తొలగించినటువంటి ఇలాంటి ఘాతుకానికి, మోసానికి పాల్పడుతున్న బాల నారాయణరెడ్డిని ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి, తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మండల కమిటీ నాయకులు రఫాయల్, సుందరయ్య, జమాల్,రత్నమయ్య నారాయణ, బీబీ, మేరి కార్మికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాలేజ్ అండ్ హాస్టల్ డే" వేడుకలు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో నున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల యందు "కాలేజ్ అండ్ హాస్టల్ డే" వేడుకలు మరియు "లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్", " టూ-వీలర్ పార్కింగ్ షెడ్డు" ప్రారంభోత్సవ కార్యక్రమాలు గురువారం అనగా 26 జూన్ ఘనంగా జరిగాయి. ఈ కాలేజ్ అండ్ హాస్టల్ డే వేడుక కార్యక్రమం ముందుగా కళాశాలలో మామిడి మరియు చిరుధాన్యాల ప్రాసెసింగ్ కొరకు ఏర్పాటు చేసిన "లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్" ను ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఎ. మణీ మేడమ్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ అధికారిణి ఇంజనీర్ నజ్మా తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన "టూ- వీలర్ పార్కింగ్ షెడ్డు" సదుపాయాన్ని కూడా ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి ప్రారంభించారు. అనంతరం కాలేజ్ అండ్ హాస్టల్ డే వేడుకలను విశ్వవిద్యాలయ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఎ. మణీ మేడమ్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎగుమతి అభివృద్ధి అథారిటీ కి సంబంధించిన తెలంగాణ ప్రాంతీయ విభాగాధిపతి శ్రీ ఆర్. పి. నాయుడు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా స్పైస్ బోర్డ్ అధికారి జి. శివకుమార్ మరియు కళాశాల పూర్వ విద్యార్థుల తరపున వై. స్వామి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్. ఆర్. శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఫుడ్ టెక్నాలజిస్టులు పాత్ర కీలకమని తెలిపి, పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో చక్కని వనరులు ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు ఉన్న అనేక ఉద్యోగ అవకాశాలను ప్రస్తావిస్తూ విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల




గురించి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మరియు హాస్టల్ గురించి వార్డెన్ డాక్టర్ రాజేష్ నివేదికలను ఉపకులపతి సమక్షంలో సభలో చదివారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థి అవార్డుకు ఎంపికైన కుమారి ఎమ్. ఈశ్విత, ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ గా ఎంపికైన ఎమ్. వరప్రసాద్ లకు, వివిధ క్రీడలు, సాంస్కృతిక పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఉపకులపతి చేతుల మీదగా బహుమతులను మరియు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్. ఆర్. రాజ్ కుమార్, కాఫీ ఎంటర్ప్రెన్యూర్ కిరణ్, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, కుమారి మాధవి, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ ప్రదీప్, పి.డి డాక్టర్ రాజశేఖర్, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాత ఖాసీం ఖాన్ కు పుస్తకాన్ని అందజేసిన సత్తార్ ఫైజ



కడప టౌన్, మేజర్‌న్యూస్: మూడు దశాబ్దాలుగా లలిత కళలకు, మసీదు, మందిరాలకు విరాళాలు ఇచ్చి దేశ సంస్కృతి సంప్రదాయాలను మతసామరస్యం కోసం పాటుపడుతున్న విశాల హృదయం గల గొప్ప వ్యక్తి, పేదల పెండ్లికి నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచిన దాత లయన్ ఖాసీం ఖాన్ అని ప్రముఖ ఉర్దూ కవి సత్తార్ ఫైజి కొనియాడారు. నా పుస్తక ప్రచురణ కూడా ఆర్థిక సహాయం అందించి అభినందించి ప్రోత్సాహించిన మన సున్న మహామనిషి. ఆయన సందేశం కూడా పుస్తకంలో పొందుపరచడం జరిగిందని ఫైజి అన్నారు. గురువారం ఖాసిం ఖాన్ వారి కార్యాలయం లో వ్యాసాల పుస్తకం "ఉర్దూ హృదయం లో తెలుగు స్వరం" ఆయనకు సమర్పించి సత్తార్ ఫైజి కృతజ్ఞతలు తెలిపారు. సమాజం దాతలకు ఎప్పుడు గౌరవస్తుందని రచయిత అన్నారు. ఆయన చేసిన సహాయ సహకారాలు మరువలేమని దేవుడు ఆయన,కు ఆయుష్షు ఆరోగ్యం ప్రసాదించాలని బహుభాషా రచయిత సత్తార్ ఫైజి ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా పచ్చిరొట్టె, డ్రోన్‌ల పంపిణి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం శివపురం గ్రామం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సబ్సిడీ పచ్చి రొట్టే విత్తనాలను మరియు డ్రోన్లను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొలానికి ఎరువులు అధిక మోతాదులో వాడితే భూమి దిగుబడి తగ్గిపోయి పనికిరాకుండా పోయే అవకాశం ఉందని తెలిపారు. డ్రోన్ విలువ 9.80 వేల రూపాయలు ఉండగా ప్రభుత్వం 8 లక్షలు సబ్సిడీతొ ఇస్తుందని మిగతాది రైతులు పెట్టి బ్యాంకు లోన్ తీసుకోవచ్చని తెలిపారు.ఎకరా పొలానికి మందు పిచికారీ చేయాలంటే మనుషుల ద్వారా ఎక్కువ సమయం పడుతుందని అదే డ్రోన్ ద్వారా ఆరు నిముషాలలో పిచికారీ చేయచ్చునన్నారు. 5 మంది రైతులకు డ్రోన్ ద్వారా ఉపాధి పొందవచ్చునని తెలిపారు.మార్కెట్ యార్డ్ లో రైతులు ధాన్యం నిల్వ ఉంచుకోవడం మంచిదని నెలకు బస్తాకు మూడు రూపాయలు ఖర్చు మాత్రమే వస్తుందని తెలిపారు.మార్కెట్ యార్డ్ ల విషయంలో రైతుల ద్వారా పిర్యాదు రాకుండా పని చేయాలని ఎమ్మెల్యే అధికారులకు చూచించారు.ఈ కార్యక్రమంలో శివపురం సర్పంచ్ భాస్కరరెడ్డి,భీముడు, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పి. రవీంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 5ను సవరించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జీవో నెంబర్ 5 ను సవరించాలని సొంత మండలాల్లోనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మస్తాన్ జేఏసీ కన్వీనర్ నాగార్జున మాట్లాడుతూ రికార్డు అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులకు గెజిటెడ్ స్థాయి నిబంధనలు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రేసులైజేషన్ ప్రక్రియను పూర్తిగా రద్దుచేసి బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. రేషనలైజేషన్ ప్రక్రియలో మహిళా సంరక్షణ కార్యదర్శులు సర్వేయర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని వీరికి బదిలీల ప్రక్రియ నిలువుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రమోషన్ల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని జాప్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ శాంతి సింధూరి స్రవంతి శ్రీ లక్ష్మీ విజయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి రెడ్డి సంజీవరెడ్డి, శ్రీలత పెళ్లి రోజున వృద్ధులకు అన్నదానం



**లింగాల మేజర్‌న్యూస్:** పులివెందుల సీనియర్ టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి మరియు శ్రీలత వారి పెళ్లి రోజు సందర్భంగా గురువారం ఇప్పట్ల గ్రామ సమీపాన ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ లో మరియు,పులివెందులలో అందులు అనాధాశ్రమంలో మరియు దీనబంధు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు మరియు వారికి అరటి పండ్లు మామిడి పండ్లు ఆపిల్ పళ్ళు ఇలాంటివి వారికి అందించారు. టిడిపి నాయకులు,కరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా వారి పెళ్లి రోజుకు మరియు వారి పుట్టినరోజుకు లీలావతి చారిటబుల్ ట్రస్ట్ లో అన్నదాన కార్యక్రమం జరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలుగజేస్తుందని ఆయన సంతోషంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, శ్రీనివాసులు రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, శివ, మరియు వృద్ధులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి పోకూడదు

### మత్తు కోసం జీవితాలను పాడు చేసుకోవద్దు
### మత్తును వదలండి.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి - ఆర్డీఓ, డీఎస్పీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఒక క్షణం మత్తు కోసం జీవితాలను పాడు చేసుకోవద్దని, మత్తును వదిలి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆర్డీవో చిన్నయ్య, డి. ఎస్. పి బొకే మురళి నాయక్ లు యువతకు సూచించారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా డి. ఎస్. పి ఆధర్యంలో స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద మత్తు పదార్థాలు వాడకంపై కలిగే నష్టాలను ప్రజలకు వివరించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా డి. ఎస్. పి మురళి నాయక్, సిఐలు చాంద్ బాషా, రమణ, నరసింహులు, ట్రాఫిక్ సీఐ హాజీవల్లి, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డిలు ఎస్సైలతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పూలంగల వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిఓ చెన్నయ్య తాసిల్దార్ నజీర్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు. అనంతరం ఆర్డిఓ, డిఎస్పీలు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి పోకూడదని, గంజాయి, మద్యం,కోకాయిన్ ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. పిల్లలను ముఖ్యంగా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. కళాశాలకు వెళ్లే విద్యార్థుల కదలికల పట్ల నిఘా ఉంచి పిల్లలలో మార్పు తెచ్చేందుకు తల్లిదండ్రులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తు పదార్థాలు సేవించే విద్యార్థులపై తోటి విద్యార్థులు ఫిర్యాదు చేసి అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. మద్యం మత్తులో చిన్నారులపై కూడా అత్యాచారాలు చేస్తున్న ఘటనలు ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో చోటు చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు జరిపే వారిపై పోలీసులు గట్టి నిగా ఉంచామని ప్రజలు కూడా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఎస్ఐలు పోలీసులు ప్రజలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర అధ్యాపకులు బాలకొండ గంగాధర్‌కు డాక్టరేట్



**కడప - మేజర్‌న్యూస్:** ప్రముఖ చరిత్రకారుడు ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకుడు బాలకొండ.గంగాధర కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ( పీహెచ్డీ )డిగ్రీ పట్టా ని ప్రకటించింది. సార్వత్రిక విశ్వవిద్యాలయం చరిత్ర శాఖ సీనియర్ ఆచార్యులు డాక్టర్ ఈ.సుధారాణి పర్యవేక్షణలో 2022 సంవత్సరం నుంచి ఆంధ్ర లుమినరీస్ అట్ రాష్ట్రపతి భవన్ (రాష్ట్రపతి భవన్ కు ఆంధ్ర ప్రముఖులు విమర్శనాత్మక అధ్యయనం) పై పరిశోధన చేశారు. స్వాతంత్ర అనంతరం సమైక్య భారతదేశ నిర్మాణానికి వివిధ ప్రాంతాల ప్రజలు నాయకులు, దేశ సమగ్రతకు కృషి చేయడం జరిగింది. అందులో భాగంగా దేశములోనే మొదటగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ భారతదేశ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించిందని ఆయన అన్నాడు. అందులోనూ దేశ ప్రథమ పౌరులుగా వ్యవహరించే రాష్ట్రపతుల పాత్ర మరింత కీలకము. దాదాపు 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 15 సంవత్సరాల పాటు ఆంధ్ర ప్రాంతం నుంచి ముగ్గురు రాష్ట్రపతులు దేశ నిర్మాణంలో కీలకపాత్ర వహించడం ఆంధ్ర ప్రజలకు గర్వకారణమని అన్నారు .రెండవ రాష్ట్రపతిగా వ్యవహరించిన సర్వేపల్లి రాధాకృష్ణ న్ (1962-67) నాలుగవ రాష్ట్రపతిగా వరాహగిరి. వెంకటగిరి ఇతనీనే వివి.గిరిగా పిలుస్తాం మరియు మూడో రాష్ట్రపతి నీలం.సంజీవరెడ్డి 1977 82 వరకు ఈ ప్రాంతం నుంచి ఎన్నికై రాష్ట్రపతులుగా విలక్షణమైన పాత్రను పోషించారని పరిశోధన చేయడం జరిగింది. రాష్ట్రపతుల కాలంలో జరిగిన సంఘటనలు వారి కాలంలో ఎదుర్కొన్న ప్రధాన సమస్యలు వాటి పరిష్కారాలు మొదలగు వాటిపై విమర్శనాత్మకంగా చర్చించడం జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప తత్వవేత్తగా ప్రపంచ దేశాలతో సత్సంబంధలను నెలకొల్పుగా, వివి గిరి ప్రముఖ కార్మిక నాయకుడిగా దేశంలో లక్షలాదిమంది కార్మికులకు ఆదర్శ నాయకుడిగా ,నీలం సంజీవరెడ్డి గొప్ప ప్రజాస్వామ్య పరిరక్షకుడుగా పేరు సంపాదించారని పేర్కొన్నారు రాష్ట్రపతులు ప్రధానమంత్రి నాయకత్వంలోని క్యాబినెట్ మంత్రివర్గం చేతిలో రబ్బర్ స్టాంప్ అనే భ్రమను కూడా వీరు చాలా వరకు తొలగింప చేశారని తన పరిశోధనల ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ చరిత్రల అధ్యయనం ఒక దేశ సమగ్ర చరిత్రకు సోపానాలు డాక్టర్ ఘంటా చక్రపాణి ఉపకులపతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ .భారతదేశం లాంటి సువిశాల దేశ చరిత్ర సమగ్రంగా, సంపూర్ణంగా తెలుసుకోవడానికి ప్రాంతీయ చరిత్ర లు ఎంతో సవివరంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉందని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గంటా.చక్రపాణి గారు అన్నారు. బాలకొండ గంగాధర్ డాక్టర్ పిహెచ్డి పొందిన సందర్భంగా ఆయన సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ సూపర్వైజర్ సీనియర్ ప్రొఫెసర్ .ఈ .సుధారాణి ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర సీనియర్ ఆచార్యులు డాక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన స్థలం కోసం భూసేకరణ

### పరిశీలించిన ఆర్డీఓ సాయి శ్రీ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఎస్సీ కాలనీ ప్రజల అవసరాల మేరకు టంగుటూరు గ్రామంలో స్మశాన వాటిక కోసం గురువారం జమ్మలమడుగు రెవెన్యూడివిజనల్అధికారిసాయి శ్రీ అందుకుఅవసరమయ్యే భూమిని పరిశీలిం చారు. ఎన్నికలకు ముందు ఆ గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు స్మశానం కోసం స్థలం లేదని ఇబ్బందులు పడుతున్నామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి తెలపడం జరిగింది.ఈ స్మశాన స్థలం విషయంపై ఎమ్మెల్యే ఎస్సీ కాలనీ ప్రజలకుస్మశాన వాటిక కోసం భూమిని భూ సేకరణ చేయాలని తెలపడంతో ఆ మేరకు ఆర్డిఓ సాయి శ్రీ తాహశీల్దార్ వెంకటేశ్వర్లతో కలిసి ఈ స్థలాన్ని పరిశీలిం చారు ఈ భూమి స్మశాన వాటిక కు అనువుగా ఉందా ఇక్కడికి వచ్చేందుకు దారి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ స్మశాన వాటిక కోసం ఆ గ్రామానికి చెం దిన రైతు 1.13 ఎకరంలభూమిని ఇస్తానని తెలపడంతో ఆ మేరకు ఆర్డిఓ ఈ భూమిని పరిశీలించారు అనంతరం గ్రామంలోని చౌక దుకాణాన్ని తనిఖీ చేశారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందిస్తున్నార లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు పంపిణీ చేసే చక్కర నిత్యవసర ధరల వివరాలను అడిగారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి సరళ గ్రామ సర్వేయర్లు శివ, శివ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.